ప్రజాశక్తి
గురువారం 20 నవంబర్ 2025
5
అనంతపురం

సెంట్రల్ ట్రస్టు ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లాలో 20 వేల మంది బాలికలకు కేంద్ర ప్రభుత్వ పథకంమైన సుకన్య సంవృద్ధి యోజన పథకం కింద ఖాతాలను తెరిచి బాలికకు పోస్టల్ ఖాతా పత్రాన్ని అందిస్తున్న ప్రధాని మోడీ

అంబరాన్నంటిన సంబరం

- ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు
- ప్రధాని, ముఖ్యమంత్రితో పాటు పలువురు ప్రముఖులు హాజరు
- పుట్టపర్తిలో ఆధ్యాత్మిక శోభ
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- బాబా పేరుపై పోస్టల్ స్టాంప్, నాణెం విడుదల

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు బుధవారం నాడు అంబరాన్ని తాకాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోపాటు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ భారత క్రికెటర్ సచిన్ టెండుల్కర్, సినీ నటి ఐశ్వారాయ్‌తోపాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు పెద్దఎత్తున పుట్టపర్తి విచ్చేయడంతో ఎక్కడాలేని సందడి నెలకొంది. ఈ సందర్భంగా హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఒకవైపు కళాకారుల ప్రదర్శనలు మరోవైపు ప్రముఖుల ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు సత్యసాయి భక్తులు వివిధ దేశాలు, ప్రాంతాల నుంచి పెద్దఎత్తున తరలొచ్చారు.

ప్రధాని చేతుల మీదుగా ఆవిష్కరణలు

ప్రధానమంత్రి నరేంద్రమోడీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొంటున్న సందర్భంగా పలు ఆవిష్కరణలు చేశారు. నరేంద్రమోడీ ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి నేరుగా పుట్టపర్తికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లతోపాటు స్థానిక నాయకులు, మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్‌లు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రశాంతి నిలయం సాయికుల్వంత్ హాలులోని సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. అక్కడ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ద్వారా స్థానిక రైతులకు వంద గోవులను దానం చేసే కార్యక్రమాన్ని ప్రధాని మోడీ చేతుల మీదుగా ఆరంభించారు. అనంతరం హిల్‌వ్యూ స్టేడియంలో వంద రూపాయల నాణేం, బాబా జీవిత చరిత్రను తెలియజేసే పోస్టల్ స్టాంపులను ఆవిష్కరించారు. అనంతరం సెంట్రల్ ట్రస్టు ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లాలో 20 వేల మంది బాలికలకు కేంద్ర ప్రభుత్వ పథకంమైన సుకన్య సంవృద్ధి యోజన పథకం కింద ఖాతాలను తెరిపించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముగ్గురు పిల్లలకు దీనికి సంబంధించిన పత్రాలను అందజేశారు.

అలరించిన కళా ప్రదర్శనలు

శతజయంతి ఉత్సవాల్లో ప్రధాన మంత్రితోపాటు ప్రముఖులు విచ్చేసిన సందర్భంలో హిల్‌వ్యూ స్టేడియంలో పెద్దఎత్తున కళా ప్రదర్శనలు చేపట్టారు. ఇవి అందరినీ అలరించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోపాటు, ప్రముఖులందరూ ఎంతో ఆసక్తిగా ప్రదర్శనలను తిలకించారు. కూచిపూడి నృత్యం, గుజరాత్‌కు చెందిన గర్బా డ్యాన్సుతోపాటు, వివిధ భాషాల్లో సత్యసాయిబబాను కీర్తిస్తూ రూపొందించిన గేయానికి బాలికలు నృత్య ప్రదర్శనలు చేపట్టారు. ఇక ప్రముఖ గాయిని సుధారంగనాథన్ గీతాలాపన చేపట్టారు. పద్మశ్రీ అవార్డు గ్రహిత శివమణి ఆధ్వర్యంలో తమిళనాడు, కేరళ కళాకారులతో కలిపి చేసిన ప్రదర్శనలతో స్టేడియం మారుమోగింది.

బాబా చూపిన ప్రేమమార్గం అనుసరణీయం
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

బాబా శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

సత్యసాయి బాబా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన చాటిక ప్రేమ, ఆయన బోధనాలు, సేవా స్ఫూర్తి ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ అందరినీ నడిపిస్తున్నాయని కొనియాడారు. 'లవ్ ఆల్ -సర్వ్ ఆల్' అన్న బాబా మాటలు ప్రేమను సేవగా మార్చే ఆధ్యాత్మిక సందేశమని పేర్కొన్నారు. గుజరాత్ భూకంపం సమయంలోనూ అక్కడికి సత్యసాయి భక్తులు ఎంతో మంది వచ్చి బాధల్లోనున్న ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. ఆ సేవలను ఆ సంస్థ ఇప్పటికీ కొనసాగించడం అభినందనీయమన్నారు. వసుదైక కుటుంబమన్న నినాదానికి సత్యసాయి జీవితం సజీవ ఉదాహరణ అని అభివర్ణించారు. సేవే భారతీయత నాగరికతకు మూలం అన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ద్వారా మూడు వేల కిలోమీటర్ల పైపులైన్ ఏర్పాటు, ఒడిశాలో వరద బాధిత కుటుంబాలకు గృహ నిర్మాణాలు, బిల్లింగ్ కౌంటర్లేలేని ఆసుపత్రులు, విద్యాలయాల ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇది ఆధ్యాత్మికత అంటే ప్రజలకు సేవ చేయడం, ప్రేమను పంచడం అన్నదానిని బాబా చాటి చెప్పారని కొనియాడారు.

'మానవసేవే మాధవ సేవ' అనిచాటిన బాబా

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



- ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు మానవసేవయే మాధవసేవ అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సత్యసాయిబాబా అని కొనియాడారు. ఆయన విద్య, వైద్యం, తాగునీటి వసతిని లక్షల మందికి ఉచితంగా అందించారని గుర్తు చేశారు. ప్రేమ ఒక్కటే మతం... హృదయం ఒక్కటే భాష, మానవత్వమే కులం అని ప్రపంచానికి చాటిన గొప్ప మానవతావాది సత్యసాయి బాబా అని పేర్కొన్నారు.

- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ ఆయన ప్రవచనాలతో ఎంతో మంది ప్రభావితమై ప్రజలకు ఉచితంగా సేవచేయడానికి ముందుకొచ్చారన్నారు. ఆయన చూపిన సేవామార్గం అనుసరణీయమని పేర్కొన్నారు.

- సత్యసాయి బాబా బోధించిన ప్రేమ, సేవా మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు బాధ్యతని ట్రస్టీ సభ్యుడు అర్‌జె.రత్నాకర్ తెలియజేశారు. శతజయంతి మహోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. సత్యసాయి బాబా ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ మానవతా విలువలను చాటి చెప్పారన్నారు. సత్యసాయి విద్యాసంస్థల్లో చదివిన వేలాది మంది విద్యార్థులు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవ చేస్తున్నారని గర్వంగా తెలిపారు.

- సత్య సాయి బాబా చేసిన సేవతోనే ఆయన ప్రజల గుండెల్లో భగవంతుడు అయ్యాడని ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బాబా ఆధ్వర్యంలో ఆధ్యాత్మికతకు గ్లోబల్ ఐకాన్‌గా పుట్టపర్తి ఎదిగిందన్నారు. విద్య, వైద్యం అందరికీ అందించేలా సేవా మార్గాన్ని విశ్వవ్యాప్తం చేశారని కొనియాడారు.

- భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండుల్కర్ సత్యసాయి బాబాతో తనకున్న అనుబంధాన్ని తెలియజేశారు. చిన్నతనంలో తనకు జుట్టు ఆయనలా ఉందని అందరూ బాబా అనే వారిని గుర్తు చేసుకున్నారు. 2011లో ఆయన్ను కలిశాక తన సందేహాలు, ఆలోచనలను ముందుగా గ్రహించి నివృత్తి చేయడం ద్వారా ప్రేరణ పొందానిని చెప్పారు. ఆయన మాటలు తనలో ఆత్మవిశ్వాసాన్ని నింపాయని పేర్కొన్నారు.



- సినీనటి ఐశ్వర్యారాయ్ మాట్లాడుతూ సత్యసాయి బాబా ఆధ్వర్యంలో బాలవికాస్ పేరుతో వేలాది మంది పిల్లలకు నైతిక విలువతోపాటు విద్యను అందిస్తున్నాయన్నారు. బాబా ఎప్పుడు ఆంగ్లలో ఐదు డి లగురించి చెప్పేవారన్నారు. క్రమశిక్షణ, అంకితభావం, భక్తి, దృఢసంకల్పం,. సత్యం వివేకం కలిగుండాలని బోధించేవారన్నారు. ఇవే జీవితానికి పునాది అని చెప్పేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు, శ్రీనివాస వర్మ తోపాటు రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవితమ్మ, ఆనగాని సత్యకుమార్‌తోపాటు సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టి రత్నాకర్, సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ ఛైర్మన్ చక్రవర్తి, సత్యసాయి ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ నిమిష్ పాండే తదితరులు పాల్గొన్నారు.

బాబా పేరుతో రూపొందించిన పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబ నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సచిన్ టెండుల్కర్ తదితరులు

బాబా మహాసమాధిని దర్శించుకుంటున్న ప్రధాని మోడీ

శతజయంతి ఉత్సవాల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

బ్యాంక్ గ్యారెంటీతో సీజ్ చేసిన ఎరువులు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరం కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న ఎన్‌ఆర్ ఫర్టిలైజర్ దుకాణంలో గత నెల 30వ తేదీన అనధికారికంగా నిల్వ ఉంచారన్న అభియోగంతో రూ.24,40,431విలువ గల ఎరువులను వ్యవసాయ అధికారులు సీజ్ చేసి 6ఎ కేసు నమోదు చేశారు. దీనిపై బుధవారం నాడు కలెక్టర్ విచారణ జరిపి ఎన్‌ఆర్ ఫర్టిలైజర్ దుకాణదారుడుతో రూ.24,40,431 బ్యాంకు గ్యారంటీ తీసుకుని సీజ్ చేసిన ఎరువులను విడుదల చేయాలని మండల వ్యవసాయ అధికారికి మధ్యంతర ఉత్తర్వులను జారీ చేశారు. అనధికారిక ఎరువులను రవాణ చేసిన ఒక్కోక్క ఆటోకు రూ.2500బ్యాంకు గ్యారంటీ తీసుకుని ఆ ఆటోలను విడుదల చేయాలని కలెక్టర్ ఆదేశించారని అనంతపురం డివిజన్ వ్యవసాయ అధికారి జిఎం.అల్తాఫ్ అలీ ఖాన్, మండల వ్యవసాయ అధికారి ఎ.వెంకట కుమార్ తెలిపారు.

ఇందిరా గాంధీకి నివాళి

ప్రజాశక్తి-యల్లనూరు

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జయరాం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఇందిరా గాంధీ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

23న జిపిఎస్ఎస్ ఆవిర్భావ సభ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

గిరిజన ప్రజా సంక్షేమ సంఘం (జిపిఎస్ఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన పాతూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఉన్న గిరిజన భవన్‌లో ఆవిర్భా సభ నిర్వహిస్తున్నట్లు జిపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి.మల్లికార్జున నాయక్ తెలిపారు. బుధవారం రోడ్లు భవనాల శాఖ అతిథిగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆవిర్భావ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 23వ తేదిన ఉదయం 10.30 గంటలకు అనంతపురం పాతూరులోని గిరిజన భవనంలో నిర్వహిస్తున్న సభకు గిరిజన ఉద్యోగులు, నాయకులు, రాజకీయంగా ఇతర పార్టీల్లో ఉన్న గిరిజనులు, డైరెక్టర్‌లు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, మేధావులు హాజరవుతున్నారని తెలిపారు. గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ఎస్ జాతీయ గౌరవాధ్యక్షులు డి.నారాయణస్వామి నాయక్, కేశవ నాయక్, జెన్నే ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైసిపి సోషల్ మీడియా, మేధావుల విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. అనంతపురం నగరం నడిమి వంక నుంచి కళ్యాణదుర్గం రోడ్ వరకు యువత, ప్రజలతో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వైసిపి సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా సలామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలను వైద్య విద్యకు దూరం చేసేలా మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరణ చేస్తోందన్నారు. తక్షణం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మేధావుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరయ్య, కట్టుబడి తానిషా, నాయకులు రిటైర్డ్ అధ్యాపకుడు మహాదేవ రెడ్డి, రాధాకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

ఇందిరా గాంధీకి నివాళులు అర్పిస్తున్న గ్రంథాలయ అధికారులు, అతిథులు

గ్రంథాలయాల సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

గ్రంథాలయాల ద్వారా ప్రజలు, నిరుద్యోగులు, యువతకు అందిస్తున్న సేవలు ఆదర్శనీయంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ స్వప్న అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం 6వ రోజు కొనసాగాయి. బుధవారం సాయంత్రం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమా అధ్యక్షతన నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా స్వప్న, లలితకళాపరిషత్ కార్యదర్శి గాజుల పద్మజ, డాక్టర్ ఎంఎస్.బంద, అసిస్టెంట్ ప్రొఫసర్ సువర్ణ మోహన్, ఎన్.యంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రరియన్ పి.కమ్మన్న, సహా గ్రంథాలయాధికారి డి.గోవిందు, సీనియర్ అసిస్టెంట్ రాజు, రామాంజినమ్మ, జిఎం.బాషా, కిరణ్, జీవన, బాలచంద్ర, ఇందిరమ్మ, ఉజ్జనేశ్వరి, శివమ్మ, శిరీషా, గంగాధర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించండి

సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం రూరల్ గ్రామ పంచాయతీ పరిధిలో పని చేస్తున్న కార్మికులకు బకాయి పడ్డ వేతనాలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు టి.గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శివ ప్రసాద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.రామాంజినేయులు డిమాండ్ చేశారు. బుధవారం అనంతపురం రూరల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం రూరల్ గ్రామ పంచాయతీలో పారిశుద్యం, వీధి దీపాలు, నీటి సరఫరా వంటి విభాగాల్లో పని చేసే 40 మంది గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలల వేతనాలు బకాయి ఉందన్నారు. అనేక రోజులుగా అధికారుల చుట్టూ తిరిగి, వినతి పత్రాలు సమర్పించినా స్పందన లేదన్నారు. అయినా స్పందించకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితులలో విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు కార్మికులు దిగారని తెలిపారు. రెండు నెలలుగా వేతనాలు లేకపోతే కార్మికులు ఏం తిని గడుపుతారని మండిపడ్డారు. పనులు చెప్పడానికి వచ్చిన చేతులు జీతాలు ఇవ్వడానికి రావా అని నిలదీశారు. కార్మికులు చేస్తున్న ఆందోళన దగ్గరికి వచ్చిన పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ బాబు, కార్మికుల దగ్గర నుంచే ఫోన్ ద్వారా సర్పంచితో మాట్లాడి గురువారం ఒక నెల జీతం కార్మికుల అకౌంట్లో వేస్తామని, ఈ నెల ఆఖరిలోపు పెండింగ్ ఉన్న జీతం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యదర్శి హామీతో కార్మికులు నాయకులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు ఆది, మల్లికార్జున, నాగరాజు, రామాంజి, ప్రభుదాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

గృహాల మంజూరుకు ఈకేవైసీ ఆటంకం

ప్రజాశక్తి-యల్లనూరు

మండలంలోని వివిధ గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేదలు గృహ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండలాధికారులు తెలియజేశారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో బుధవారం నాడు చాటింపు వేయించారు. రేషన్‌కార్డు, సొంత స్థలం ఉండి గృహం లేని వారు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తుందన్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా గృహ నిర్మాణ దరఖాస్తు దారులు తప్పనిసరిగా ఉపాధి జాబ్‌కార్డు కలిగి ఉండాలనే నిబంధన విధించారు. ఈ నిబంధన పేద లబ్ధిదారులకు తీవ్ర నష్టం చేస్తోంది. ఇటీవల ఉపాధి హామీ జాబ్ కార్డు లబ్ధిదారులు ఈకేవైసీ చేయించుకోవాలని ప్రభుత్వం నిబంధన పెట్టింది. ఈకేవైసీ లేని జాబ్ కార్డులు తొలగిస్తామంటూ అధికారులు తెలియజేశారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా ఈకేవైసీ పూర్తి చేయించుకోని జాబ్‌కార్డులను తొలగించామంటూ అధికారులు చెబుతున్నారు. ఈ సమయంలో గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా జాబ్ కార్డ్ కలిగి ఉండాలని ప్రభుత్వం నిబంధన గృహ నిర్మాణదారులపై పడుతోంది. ఉపాధి ఈకేవైసీ నిబంధనతో చాలా మంది గృహ నిర్మాణానికి అర్హులై ఉండి కూడా దరఖాస్తు చేసుకునేందుకు వీలు లేకుండా పోతోంది. దీంతో పాటు గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న రూ.1.50 లక్షల సాయం ఏమూలకూ సరిపోవడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఈకేవైసీ నిబంధనను తొలగించడంతో పాటు, గృహ నిర్మాణ సాయాన్ని పెంచాలని పలువురు కోరుతున్నారు.

అరటి కిలో రూ.6తో కొనండి

ప్రభుత్వ ఆదేశాలను వ్యాపారులు పాటించాల్సిందే - కలెక్టర్ ఓ.ఆనంద్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో అరటి పండించిన రైతుల నుంచి వ్యాపారులు కిలో అరటి ఆరు రూపాయలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని, రూ.8 తగ్గకుండా ఎగుమతి ధరలతో విక్రయించుకోవాలని కలెక్టర్ ఓ.ఆనంద్ పండ్ల వ్యాపారులు, ఎగుమతి దారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని అరటి పండ్ల వ్యాపారులు, ఎగుమతి దారులు, ఉద్యాన శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో ధరల నియంత్రణపై కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాపారులు అరటి కిలోకు రూ.6 తగ్గకుండా రైతుల నుంచి కొనుగోలు చేయాలన్నారు. ఎగుమతి దారులు ఇతర దేశాల మార్కెట్‌కు కిలో రూ.8 తగ్గకుండా కొనుగోలు చేయాలన్నారు. లేని పక్షంలో జిల్లాలో వేల సంఖ్యలో ఉన్న మహిళా సంఘాల ద్వారా రైతుల నుంచి అరటి పంట కొనుగోలు చేసి ప్రజలకు ఇంటి దగ్గరకే సరఫరా ద్వారా అమ్మకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అరటి నాణ్యత పెంచేందుకు రైతులు క్షేత్రస్థాయి సిబ్బందికి ఎగుమతి దారుల కంపెనీల ద్వారా శిక్షణ ఇవ్వాలని జిల్లా ఉద్యాన అధికారికి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన అధికారి డి.ఉమాదేవి, జిల్లా మార్కెటింగ్ అధికారి రాఘువేంద్ర కుమార్, జిల్లా గ్రామీణ అభివద్ధి ప్రాజెక్టు డైరెక్టర్ టి.శైలజ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు దేవానంద్ కుమార్, ఉద్యాన అధికారి నెట్టికంటయ్య, అరటి ఎగుమతిదారులు శ్రీకష్ణ ఇంపెక్స్, ఐఎన్ఐ, నోవా, సన్ రియా, దేహత్, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

బాలలపై అకృత్యాలకు పాల్పడితే కఠినచర్యలు

ప్రజాశక్తి-అనంతపురం

జెఎన్‌టియు ఒటిపిఆర్ఐ జాతీయ సేవా పథకం విభాగం నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవ రోజు బుధవారం నాడు 'బాలల మీద లైంగికపరమైన అకత్యాలు, అత్యాచారాలను నిరోధించే పోస్కో చట్టంపై వివరించారు. రేకులకుంట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒటిపిఆర్ఐ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.లహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారిని ఎ.నర్మద బాలల హక్కుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాంతమని, కృష్ణమాచారి, మంజునాథ్, పాల్గొన్నారు.

ఫార్మాడీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురము జెఎన్‌టియు పరిధిలో సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో నిర్వహించిన ఫార్మాడీ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. వైస్‌ఛాన్సలర్ హెచ్.సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య ఆదేశాలతో మేరకు ఒకటవ సంవత్సరం (ఆర్17) రెగ్యులర్, సప్లిమెంటరీ, ఐదవ సంవత్సరం (ఆర్ 17) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విడదల చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి.నాగప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య ఎపి.శివకుమార్ అడిషినల్ కంట్రోలర్స్ జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం.అంకారావు పాల్గొన్నారు.

ఫలితాలు విడుదల చేస్తున్న జెఎన్‌టియు విభాగాల అధికారులు

హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

23న 'అనంత'కు జగన్

వివాహానికి హాజరుకానున్న వైసిపి అధినేత

ప్రజాశక్తి-రాప్తాడు

వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 23వ తేదీ అనంతపురం వస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు వైసిపి నాయకులు తోపుదుర్తి రాజశేఖరరెడ్డి తెలిపారు. తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి కూమార్తె వివాహం ఆదివారం రాప్తాడు సమీపంలో జరగనుంది. ఈ వివాహ వేడుకకు జగన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం జగన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, డీఎస్పీ వెంకటేశులు, సిఐ శ్రీహర్ష వివాహ వేదిక, హెలిప్యాడ్, తదితర ప్రాంతాలను పరిశీలించారు. జాతీయ రహదారి నుంచి లింగనపల్లికి వెళ్లే దారిలో బొమ్మేపర్తి సచ్చిదానందస్వామి ప్రవేశద్వారం సమీపంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు పరిశీలించారు. ఇక్కడి నుంచి వివాహ వేదిక వద్దకు కారులో వెళ్లేలా ఏర్పాట్లు చేయనున్నారు. అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు.

పెద్దవడుగూరులో చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి, అనంతపురంలోని ఎ.నారాయణపురంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, బుక్కరాయసముద్రంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-పామిడి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ తెలిపారు. పట్టణంలోని రహమత్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యేతో పాటు ఆయన తనయుడు ఈశ్వర్, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడుయాదవ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోగా చంద్రబాబు గాడిలో పెడుతున్నారన్నారు. రైతులకు అండగా ఉండే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని తెలిపారు. కార్యక్రమంలో యోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామ సభలతో సమస్యలు పరిష్కారం

పెద్దవడుగూరు : గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని దిమ్మగుడి గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రైతులకు రెండో విడత అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశామన్నారు. వైసిపి హయాంలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామసభలు నిర్వహించడం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే వీలుంటుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఉషారాణి, ఎస్ఐ ఆంజనేయులు, ఎంపిడిఒ బరాన్‌సాహెబ్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలు ఆంజనేయులు, నెట్టికంటయ్య, టిడిపి మండల కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి, ఉత్తర కాలవ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ దిమ్మగుడి రాజారెడ్డి, కేశవరెడ్డి, నాయకులు గంగరాజు, కేశవరెడ్డి, కొండూరు కేశవరెడ్డి, హరినాథ్‌రెడ్డి, బాలరాజు, తిలక్‌రెడ్డి, నారాయణస్వామి, చిరంజీవి, బాషా, పరమేష్‌రెడ్డి, రమేష్‌యాదవ్ తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : పిఎం కిసాన్ 21వ విడత, అన్నదాత సుఖీభవ 2వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. శింగనమల రైతుల ఖాతాల్లో రూ.37.60కోట్లు జమ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అనంతపురం : అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలోని రైతులకు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ చేతులు మీదుగా రెండో విడత అన్న దాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులను అందించారు. 371 మంది రైతులకు రూ.24.83 లక్షలు మెగా చెక్కును బుధవారం నాడు ఎ.నారాయణపురం రైతు సేవా కేంద్రంలో అనంతపురం మండల వ్యవసాయ అధికారి ఏ.వెంకటాకుమార్‌తో కలిసి అందించారు. ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా పరీక్ష కేంద్రం ఎడీఏ రోజా పుష్పలత ఏఈవో మురళీ కృష్ణ పాల్గొన్నారు.

తిరుపతిలో 12 నుంచి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి-గుత్తి

రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో తిరుపతిలో జరిగే ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్‌యాదవ్ కోరారు. ఈ మేరకు బుధవారం పట్టణంలో మహాసభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేస్తోందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ విద్య పరిరక్షణ, వైద్య విద్య ప్రయివేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పోరాటాలు చేస్తామన్నారు. మహాసభలకు విద్యార్థులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు భాస్కర్, గోవర్ధన్, శివ, విజయ్, బాలు, రజాక్, నాని, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉరవకొండలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎం.హారుణ్ రషీద్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. హారున్ రషీద్ మాట్లా డుతూ ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా మహిళా హాస్టల్, ఐటిఐ కళాశాలకు నూతన భవనం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనుబంధంగా పీజీ కళాశాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆ మహాసభకు విద్యార్థులు, మేధావులు తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రాజేష్, నాయకులు సిద్ధార్థ, నరేష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ స్వరూప్

బిటిపి కాలువ పనులు మరింత వేగవంతం

హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ స్వరూప్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

కళ్యాణదుర్గం జీవనాడిగా భావించే బైరవానితిప్ప ప్రాజెక్టు కాలువ పనులను మరింత వేగవంతం చేస్తున్నామని హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ స్వరూప్ తెలిపారు. ఆయన బుధవారం టిడిపి నాయకుడు అవినాష్, ఇతర ఇంజినీర్లతో కలిసి మండలంలోని బోరంపల్లి, మున్సిపాలిటీ పరిధిలోని ఒంటి మిద్ది గ్రామాల వద్ద జరుగుతున్న కాలువ పనులను పరిశీలించారు. పనులు త్వరతగతిన పూర్తి చేయాలని నిర్దేశించామన్నారు. ఇందు కోసం మరిన్ని వాహనాలను కూడా సమకూర్చాలని వివరిం చారు. స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చొరవతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. ఇప్పుడిప్పుడే ఈ పనులు ఊపందుకుంటున్నాయన్నారు.

పేరుమార్పు / సవరణ

నా కుమార్తె పి.బేబి D/o పగిడాల ప్రభాకర్ పండిట్, నివాసం : డోర్ నెం. 11/372, మిస్సమ్మ కాలనీ, అరవిందనగర్, అనంతపురం జిల్లా.
ప్రస్తుతం నా కుమార్తె ఆధార్‌లో ఆమెపేరు పి.బేబి అని నమోదు కాబడినది. ఇప్పుడు పుట్టినతేదీ సర్టిఫికెట్ ప్రకారం మార్పు చేయగా **పగిడాల అని ప్రిస్కిల్లా** D/o పగిడాల ప్రభాకర్ పండిట్ **(PAGIDALA ANNIE PRISCILLA D/o PAGIDALA PRABHAKAR PANDITH)** గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా కుమార్తె పేరు **పగిడాల అని ప్రిస్కిల్లా** గా పిలవబడును. ఆధార్‌లో మార్పుకొరకు.

రైతు రుణ విముక్తి చట్టం తీసుకురావాలి

ఎపి రైతు సంఘం 13వ జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాయదుర్గం/డి.హీరేహాల్

ఎపి రైతు సంఘం జిల్లా మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

రైతులను అప్పుల ఊబి నుంచి రక్షించేందుకు కేరళ తరహాలో రైతు రుణ విముక్తి చట్టం తీసుకు రావాలని, రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో గార్లదిన్నెలో నిర్వహిస్తున్న ఎపి రైతు సంఘం 13వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద పార్టీ నాయకులతో కలిసి మహాసభ గోడపత్రిక విడుదల చేశారు. మల్లికార్జున మాట్లాడుతూ అన్ని పంటలకు మద్దతు ధర నిర్ణయించాలని, పంట ఉత్పత్తులను ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోలు చేయాలని, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల బిగింపును ఆపాలని, ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని, భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని, జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని, వ్యవసాయ ఆధారిత పరిశ్ర మలు నెలకొల్పాలని డిమాండ్ చేశారు. మహాసభలో రైతుల సమస్యలు, ప్రభుత్వ విధానాలపై చర్చించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు నాగరాజు, రమేష్, ఆంజనేయులు, శంకర్ పాల్గొన్నారు. అలాగే డి.హీరేహాల్‌లో ఎపి రైతు సంఘం 13వ జిల్లా మహాసభను పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కమిటీ సభ్యులు ఎం.మల్లికార్జున ఆధ్వర్యంలో జాజరకల్లు గ్రామంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు శివరామ్, సురేష్, పరసప్ప పిలుపునిచ్చారు.

పెద్దపప్పూరు టిడిపి మండల కన్వీనర్‌గా లోక్‌నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

టిడిపి మండల నూతన కన్వీనర్‌గా మండలంలోని ముచ్చుకోట గ్రామానికి చెందిన లోక్‌నాథ్‌రెడ్డిని నియమించారు. తాడిపత్రి పట్టణంలోని ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి నివాసంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి పెద్దపప్పూరు మండల కన్వీనర్‌గా లోక్‌నాథ్‌రెడ్డిని నియమించారు. లోక్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. వారు అడుగుజాడల్లో పార్టీని ముందుకు నడిపిస్తానని తెలిపారు. పెద్దపప్పూరు మండలంలో టిడిపిని మరింత బలోపేతం చేస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. మండల కన్వీనర్ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తారని తెలిపారు. లోక్‌నాథ్‌రెడ్డికి పలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దవడుగూరు టిడిపి మండల కన్వీనర్‌గా నాగేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

టిడిపి మండల నూతన కన్వీనర్‌గా మండలంలోని కాశేపల్లి గ్రామానికి చెందిన పామిరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీ కోసం పని చేశారు. గతంలో బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులుగా, తెలుగు యువత మండల అధ్యక్షులుగా పని చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో పాటు పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి మండల కన్వీనర్‌గా అవకాశం కల్పించారు. నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల కన్వీనర్ గా నియమించిన ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పోతానని, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

సమస్యలు పరిష్కరించే దాకా దీక్షలు విరమించం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

రిలేదీక్షలో పాల్గొన్న శ్రీరామిరెడ్డి తాగునీటి కార్మికులు

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించే దాకా రిలేదీక్షలు విరమించబోమని సిఐటియు నియోజకవర్గ అధ్యక్షుడు రంగనాథ్ స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం వద్ద చేపట్టిన శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికుల రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. మూడో రోజైన బుధవారం సంఘం జిల్లా కోశాధికారి వన్నూరు స్వామి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలకు రంగనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులకు వేతనం రూ. 11వేలకు తగ్గించడాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమన్నారు. రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలన్నారు. కార్మికులను బెదిరిస్తూ రూ. వంద విలువ చేసే ఖాళీ బాండ్లపై బెదిరించి సంతకాలు చేయించుకునేందుకు ప్రయత్నిస్తున్న కిరణ్, గౌతమ్‌లపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే బలవంతంగా సంతకాలు చేయించుకున్న ఖాళీ బాండ్లను వెనక్కి ఇవ్వాల న్నారు. సమస్యలు పరిష్కరించే దాకా రిలేదీక్షలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్మికులు ఓబుళపతి, బి.రామాంజినేయులు, కె.రామాంజినేయులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-పుట్లూరు

అరటి తోటను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం అరటి, మొక్కజొన్న, పత్తి రైతులను ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు బుధవారం మండలంలోని కడవకల్లు గ్రామంలో పర్యటించారు. టి.నాగేంద్ర అనే రైతు తొలగించిన అరటి తోటకు వెళ్లి రైతును పరామర్శించి సమస్యలు తెలుసుకున్నారు. సిపిఎం మండల కార్యదర్శి ఎస్.సూరి మాట్లాడుతూ మండలంలో రైతులు వేలాది ఎకరాల్లో అరటి పంట సాగు చేశారన్నారు. ప్రభుత్వం టన్ను రూ. 15వేలతో కొనుగోలు చేసి అరటి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. టి.నాగేంద్ర అనే రైతు 7 ఎకరాలు కౌలుకు తీసుకొని సుమారు రూ. 7 లక్షలు ఖర్చు చేసి అరటి పంట సాగు చేశాడన్నారు. అయితే గిట్టుబాటు ధర లేక డోజర్ పెట్టి పంటను తొలగించాడని, ఆ రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అలాగే మొక్కజొన్న, పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిచో అరటి, మొక్కజొన్న, పత్తి రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట రైతు సంఘం మండల నాయకుడు శివారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి.పెద్దయ్య, వి.కుళ్లాయప్ప, జె.పెద్దయ్య, టి.ఆదినారాయణ, భాస్కర్‌రెడ్డి, కె.నాగభూషణ పాల్గొన్నారు.

పంటలకు ఈ క్రాప్ తప్పనిసరి

ప్రజాశక్తి-బెలుగుప్ప

రైతులు సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. స్థానిక సచివాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో రూ. 7 వేల చొప్పున జమ చేశారన్నారు. పదెకరాలు లోపు ఉన్న రైతులకు 90 శాతం రాయితీపై డ్రిప్ పరికరాలు ఇస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు పూర్తిగా ఉచితంగా ఇస్తుందన్నారు. రైతులు సాగు చేసిన పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం అందజేసే ప్రయోజనాలు అందుతాయని, లేనిచో అందవన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి.అనిల్‌కుమార్, ఎంపిడిఒ లక్ష్మీనారాయణ, ఏవో పృథ్వీసాగర్, వైస్ ఎంపిపి తిమ్మప్ప, సర్పంచులు రామ్మోహన్, సాలిభాయి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, లక్ష్మీబాయి, ఎంపీఈవోలు తిమ్మారెడ్డి, నాగమణి రైతులు తదితరులు పాల్గొన్నారు.

23న జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు

రాప్తాడు : కళ్యాణదుర్గంలో ఈ నెల 23వ తేదీ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా గౌరవా ధ్యక్షులు, మండల బాధ్యులు సాకే భాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆ పోటీల్లో మండలం నుంచి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఆదర్శ పాఠశాల, ప్రయివేట్ పాఠశాలల విభాగంలో మాంటిస్సోరీ ఎలైట్ స్కూల్ పాల్గొంటాయన్నారు. సైన్స్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంచాలనే ఉద్దేశంతో ఏటా చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

30న వ్యకాసం మండల మహాసభ

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని బీసీ కాలనీలో ఈ నెల 30 తేదీ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, మండల కార్యదర్శి ఎం.మల్లేష్ తెలిపారు. స్థానిక జెడ్.వీరారెడ్డి కాలనీలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని బేతాపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన సోలార్ ప్రాజెక్టు వల్ల రైతులు, కూలీలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. మహాసభకు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు చందు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి నివాళి

పుట్లూరు : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక గ్రంథాలయంలో ఇందిరాగాంధీ జయంతి సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి స్కూల్ హెచ్ఎం.సరోజ, ఉపాధ్యాయులు నాగేశ్వరరెడ్డి, పెద్దనారాయణరెడ్డి హాజరయ్యారు. ముందుగా గ్రంథాలయ అధికారి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె దేశానికి తొలి మహిళా ప్రధానిగా విశేష సేవలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న లారీ.. వ్యక్తి మృతి

నార్పల : ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. చిలమత్తూరు మండ లంలోని కోడుమూరు గ్రామానికి చెందిన శీనయ్య (50) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బొందలవాడ గ్రామ సమీపంలో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో శీనయ్య తలకు తీవ్రమైన గాయం కావడంతో స్థానికులు 108 ద్వారా నార్పల ప్రాథమిక వైద్యశాలకు తరలిం చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. శీనయ్య చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అతడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

తాడిపత్రి రూరల్ : గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం మండలంలోని సజ్జలదిన్నె గ్రామం సమీపంలో చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని సజ్జలదిన్నె గ్రామ సమీపంలో ఆలూరు వెళ్లే దారిలో ఓ చెట్టుకు సుమారు 35 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి ఉరేసుకున్నాడు. స్థానికులు గమనించి సమాచారం ఇవ్వగా రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE Ist ADDL. JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU
O.S. No: 80/2025

Between:
Canara Bank.(Rep by its Authorized officer and Branch Manager, Canara Bank,Main Branch II, Ananthapuramu) **...Plaintiff**

AND

Mula Sowmya **...Defendant**

NOTICE TO DEFENDANT

TO,
Mula Sowmya W/o C. Lakshmikanth Reddy, Residing at D.No. 12-1-77, Ashok Nagar, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 11-02-2026వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
K RAMESH BABU,
Advocate, Anantapuramu.
Cell:9398549442

IN THE COURT OF THE Ist ADDL. JUNIOR CIVIL JUDGE ANANTHAPURAMU
O.S No: 1178/2023

Between:
M.Sitarama Raju **...Plaintiff**

AND

P.V Subramanya Sharma **...Defendant**

NOTICE TO DEFENDANT

TO,
P.V.Subramanya Sharma, S/o Late. Ramachandra Murthy, Cashier in LIC, D.No.6-4-176, Maruthi Nagar, Anantapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 22-12-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
D.PRANEETH KUMAR,
Advocate, Anantapuramu.
Cell:9885936377

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 08/2024

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Zonal Legal Officer,
Governorpeta Branch, Vijayawada. ...Disputant

And

Kasula Bestha Gunakar & Others ...Opponents

Notice to Opponent No. 5
Kasula Lakshman Kumar, S/o. Chalapathi, R/o. D. No: 26/254, Momin Street, Ananthapur, Ananthapuram District. (Opponent No. 5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 28-11-2025 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 on **28-11-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 28-11-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.P.No: 20/2025

Between:
ఎన్.లాల్ శేఖర్ **...అర్జీదారుడు/క్రెడిటార్**

V/s

జి.రామాంజినేయులు @ గుజ్జల రామాంజినేయులు మరియు ఇతరులు **...రెస్పాండెంట్స్**

నోటీసు

TO,
జి.రామాంజినేయులు @ గుజ్జల రామాంజినేయులు (R1) S/o గుజ్జల పుల్లయన R/o D.No:7/1240, మారుతి నగర్, గుత్తి టౌన్ & మండలం, అనంతపురం జిల్లా.
ఎన్.రుక్మిణి (R3) W/o N.సాంబశివుడు, R/o D.No:3/21-B, కొత్తపల్లి గ్రామము, గుత్తి మండలం, అనంతపురం జిల్లా.

పై తెలిపిన I.P నందు అర్జీదారుడు/క్రెడిటార్ మొదటి ప్రతివాదిని ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్ చేయుటకు పై తెలిపిన కోర్టు నందు అర్జీదాఖలు చేసియున్నాడు. సదరి కేసులో పై తెలిపిన మొదటి మరియు మూడవ ప్రతివాదులు 04-12-2025 తేదీన ఉదయం 10:30 గంటలకు కోర్టు యెదుట స్వతహాగ లేదా వకీలు ద్వారా హాజరై మీ యొక్క అక్షేపణలు తెలుపుకొనవలయును లేనంతట మీ పరోక్షమున పై తెలిపిన వ్యాజ్యము తీర్మానము చేయబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
బి.లక్ష్మీనారాయణ మరియు ఎల్.హనుమంత రెడ్డి,
అర్జీదారుని/క్రెడిటార్ తరుపు న్యాయవాదులు, గుత్తి
Cell:9848165583

శ్రీసత్యసాయి జిల్లా వైసిపి ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా చంద్రకుమార్

ప్రజాశక్తి-అనంతపురం

శ్రీసత్యసాయి జిల్లా వైసిపి ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా అనంతపురం రూరల్ మండల జడ్పీటీసీ జూటూరు చంద్రకుమార్‌ను నియమితులయ్యారు. చంద్రకుమార్ మాట్లాడుతూ ఎస్సీల సంక్షేమం, అభివృద్ధి వైసిపి, జగన్‌తోనే సాధ్యమౌతుందన్నారు. వైసిపి పాలనలో జగన్ ఎస్సీల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారరన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలుపే ధ్యేయంగా శక్తివంచన లేకుండా పని చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన శ్రీసత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎపి ఎన్జీవో సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి -అనంతపురం

ఎపి ఎన్జీవో నగర అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్‌రెడ్డి, శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం నగరంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. వారు పలు సచివాలయాలను సందర్శించి ఉద్యోగుల చేత సభ్యత్వ నమోదు చేయించారు. వారు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, వెంటనే నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పిఆర్‌సి కమిషన్ ఏర్పాటుతో పాటు ఇంటీరియర్ రిలీఫ్ కోసం ఎపి ఎన్‌జిఒ పోరాడుతుందన్నారు. సచివాలయ, వార్డు ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని, సాధారణ, మెడికల్, చైల్డ్ కేర్ లీవులు తీసుకోవడంలో ఉన్న ఇబ్బందులపై గురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ప్రవీణ్‌కుమార్, నగర నాయకులు ఉమాశంకర్, కిరణ్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు చేపట్టిన ఎపి ఎన్జీవో నాయకులు

చందన

మహేంద్ర

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

ప్రజాశక్తి-రాప్తాడు

మండలంలోని గొల్లపల్లి సమీపంలో ఉన్న మాంటిస్సోరీ ఎలైట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఎండి కృష్ణభరత్ , కరస్పాండెంట్ కృష్ణ సమీర, ప్రిన్సిపల్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. 9వ తరగతి విద్యార్థిని చందన, 10వ తరగతి విద్యార్థిని మహేంద్ర అండర్-17 కేటగిరీలో జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరు ఈ నెల 20, 21, 22 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులతో పాటు కోచ్ వీరన్నను పాఠశాల ఎండి, కరస్పాండెంట్, ప్రిన్సిపల్ అభినందించారు.

బేస్‌బాల్ పోటీలకు హర్షవర్ధన్

రాప్తాడు : ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకూ చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-14 బేస్ బాల్ పోటీలకు స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థి పి.హర్షవర్ధన్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎస్.అంజలీదేవి, పిడి మల్లికార్జున తెలిపారు. పి.హర్షవర్ధన్ స్థానిక ఎపి మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. పి.హర్షవర్ధన్‌ను ప్రిన్సిపల్, పిడి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్థలానికి పట్టా అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఆత్మకూరులో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు కేటాయించిన భూమిని ఇతరులు ఆక్రమించుకున్నారు. మండల టిడిపి నాయకులు ఈ విషయాన్ని టిడిపి మండల ఇన్‌ఛార్జి బాలాజీ చొరవతో ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే స్పందించారు. ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి సంబంధించిన భూమిని తిరిగి ఎస్సీలకు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. దీంతో బుధ వారం తహశీల్దార్ లక్ష్మీనాయక్, మండల కన్వీనర్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నరసింహచౌదరి, హిందూపురం పార్లమెంట్ అధికారి ప్రతినిధి శశాంక్‌బాబు చేతుల మీదుగా పట్టాను అందజేశారు.

నేడు శింగనమలలో ప్రజాదర్బార్

శింగనమల : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ తెలిపారు. అందులో ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరవుతారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీకి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ జత చేసి ఇవ్వాలన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

గుంతకల్లు : పట్టణంలోని సర్వేపల్లి రాధాకృష్ణ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్‌బిఐ సౌజన్యంతో విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ కె.రమేష్‌బాబు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే 10 మంది పేద విద్యార్థినులకు తమ వంతు సాయంగా సైకిళ్లు అందజేశామన్నారు. పేద విద్యార్థుల చదువు కోసం భవిష్యత్తులో మరింత సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బి.శ్రీనివాసులు, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ కె.సురేష్‌కుమార్, మేనేజర్ సందీప్, సురేంద్ర, అసోసియేట్ మేనేజర్ నరేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు అందజేసిన ఎస్‌బిఐ మేనేజర్లు

రైతులకు ప్రభుత్వం చేయూత


కళ్యాణదుర్గంలో చెక్కును చూపుతున్న అధికారులు, నాయకులు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

రైతులకు కూటమి ప్రభుత్వం చేయూతనిస్తోందని మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి తెలిపారు. పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం కెవికె కోఆర్డినేటర్ చెంద్రాయుడు, అగ్రికల్చర్ ఎడిఎ యల్లప్ప, నాయకులు చౌళం మల్లికార్జున, రామాంజనేయులు, నగేష్, తిమ్మప్ప సమావేశమయ్యారు. వారు పిఎం మోదీ, సీఎం చంద్రబాబుల కార్యక్రమాలను వీక్షించారు. వారు మాట్లాడుతూ పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా ప్రభుత్వ ఏటా రైతులకు రూ. 20వేలు అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా రెండో విడతగా రూ. 7వేలను రైతుల ఖాతాల్లో జమ చేస్తోందన్నారు. నియోజకవర్గానికి సుమారు రూ. 35కోట్ల సాయం అందనుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులను రైతుల ఖాతాలో జమ చేసే కార్యక్రమానికి సంబంధించి ఆత్మకూరు-1 రైతు సేవా కేంద్రంలో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. మండలంలో పిఎం కిసాన్ ద్వారా 7,074 మంది రైతులకు రూ. 1.41 కోట్లు, అన్నదాత సుఖీభవ ద్వారా 7,281 మంది రైతులకు రూ. 3.64 కోట్లు మంజూరయ్యాయి. అనంతరం రైతులు సిఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జి.శ్రీనివాసులు, తెలుగు యువత అధ్యక్షుడు అంకె ఆనంద్, శశాంక్, టి.బాబా, ఎం.ఆదెప్ప, అక్కులన్న, తిక్కస్వామి, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. జరిగినది.

నార్పల : రైతుల ఖాతాలో బుధవారం అన్నదాతసుఖీభవ, పిఎం కిసాన్ నిధులు జమ అయినట్లు సింగిల్ విండో ఛైర్మన్ ఉమామహేష్ నాయుడు తెలిపారు. స్థానిక రైతు సహకార పరపతి సంఘం కార్యాలయ ఆవరణలో ఛైర్మన్ ఆధ్వర్యంలో మండల రైతులతో కలిసి పిఎం కిసాన్ నిధులు విడుదల ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఛైర్మన్ మాట్లాడుతూ ఇది రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు. నగదు జమ కాని రైతులు రైతు సేవా కేంద్రంలో లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ మానిటరింగ్ అధికారి ఇస్మాయిల్, పాలకవర్గ సభ్యులు రామకృష్ణ, కుళ్లాయిరెడ్డి, సిబ్బంది తారకరెడ్డి, బాబయ్య, ఆదిరెడ్డి, ప్రశాంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి అరెస్ట్ దుర్మార్గం

ప్రజాశక్తి-పుట్లూరు

వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరి వెంకట్‌రెడ్డి అరెస్టు దుర్మార్గమని ఆ పార్టీ మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి ఖండించారు. పుట్లూరులో బుధవారం ఆయన మాట్లాడుతూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వెంకట్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకూ న్యాయమని ప్రశ్నించారు. ఆయనను గుంతకల్లు కోర్టులో హాజరుపరచగా బెయిల్ మంజూరైందన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని వదిలి రాష్ట్రానికి సుపరిపాలన అందించాలని సూచించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులపై అక్రమ కేసులు పెట్టినా, అరెస్టు చేసినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెట్టింపుతో సహా చెల్లిస్తామని తేల్చి చెప్పారు. ప్రభుత్వం చెప్పిన హామీలన్నింటినీ నెరవేర్చేంత వరకూ ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.

నేడు భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-బొమ్మనహాల్

భవన నిర్మాణ కార్మికులపై గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టనున్నట్లు సిఐటియు నాయకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. నాయకులు ఓబులేసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలపై కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న ధర్నాకు మండలం నుంచి భవన నిర్మాణ కార్మికులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు, హమాలీ సంఘాల నాయకులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి-పుట్లూరు

టిడిపి మండల సీనియర్ నాయకుడు, స్టోర్ బయపరెడ్డి బుధవారం గుండెపోటుతో హఠాన్మ రణం చెందాడు. విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే గుత్తా వెంకటనాయుడు ఆ గ్రామం వెళ్లి బయపరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. వెంకటనాయుడు మాట్లాడుతూ బయపరెడ్డి టిడిపి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆయన మృతి బాధాకరం అన్నారు. ఆయన వెట టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గరికపాటి సుదర్శన నాయుడు, లక్ష్మీరెడ్డి, వెంకటనాయుడు ఉన్నారు.

'ఉపాధి' ఈకేవైసీ పూర్తి చేయండి

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉపాధి హామీ కూలీల ఈకేవైసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఎంపిడిఒ అలివేలమ్మ ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ అంశంపై బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ఈకేవైసీ చేయడంలో మండలం చాలా వెనుకబడి ఉందని, ఈ ప్రక్రియను వేగవంతం చేసి వంద శాతం పూర్తి చేయాలని ఎఫ్‌ఎలను ఆదేశించారు. అలాగే ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఈసీ అంజనకుమార్, టిఎలు, బిఎఫ్‌టిలు, ఎఫ్‌ఎలు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం, మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శింగనమల

శ్రీసత్యసాయి బాబా శత జయంత్యుత్సవాల్లో పాల్గొనేందుకు బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టపర్తికి వచ్చారు. వారు ప్రత్యేక విమానంలో వచ్చి పుట్టపర్తి విమానాశ్రయంలో దిగారు. వారికి ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే శ్రావణి సిఎం చంద్రబాబును కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే ఇచ్చి ఆహ్వానం పలికారు.

పరిహారం కోసం రైతుల వినతి

ప్రజాశక్తి-గుత్తి

తమ భూముల్లో రైల్వే శాఖ అధికారులు రాళ్ల నాటారని పరిహారం ఇప్పించాలని కోరుతూ బుధవారం రైతులు తహశీల్దార్ జి.పుణ్యవతికి విన్నవించారు. అదనపు రహదారి కోసం రైల్వే అధికారులు సాగు చేసిన పంట భూముల్లో హద్దు రాళ్లు ఏర్పాటు చేశారన్నారు. భూముల్లో రైల్వే రహదారి ఏర్పాటు చేస్తే తమకు అన్యాయం జరుగుతుందని, న్యాయం చేయాలని రైతులు కోరారు. పరిశీలించి న్యాయం చేస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు.

వినతిపత్రం ఇస్తున్న రైతులు

వేములపాడులో అఖిల భారత సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి-యాడికి

మండలంలోని వేములపాడు గ్రామ సొసైటీ కార్యాలయంలో బుధవారం సింగిల్‌విండో అధ్య క్షులు జి.నాగమునిరెడ్డి, టిడిపి నాయకులు చుక్కలూరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సొసైటీ అధ్యక్షులు జి.నాగముని రెడ్డి జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకూ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది గంగశేఖర్, మహేంద్ర, ధనుంజయ, కులశేఖర్, పార్థసారథి, కులశేఖర్, రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

'అనంత'లో వరల్డ్ హెరిటేజ్ వాక్

ప్రజాశక్తి-అనంతపురం

వరల్డ్ హెరిటేజ్ వీక్ సందర్భంగా బుధవారం నగరంలో డిస్కవర్ అనంతపురం, అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్, జిల్లా టూరిజం, ఆర్కియాలజీ శాఖ సంయుక్తంగా హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ వాక్ కలెక్టరేట్ నుంచి ప్రారంభమై విక్టోరియా ఆసుపత్రి, ఆర్ట్స్ కాలేజీ, సబ్ జైలు, పీస్ మెమోరియల్ హాల్ మీదుగా మ్యూజియం వరకూ కొనసాగింది. డిస్కవర్ అనంతపురం వ్యవస్థాప కులు ఎజి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ ఆనంద్, కమిషనర్ బాలస్వామి చొరవతో 130ఏళ్ల పురాతన సబ్ జైలును 7 రోజుల్లో పునరుద్ధరించడం సాధ్యమైందని తెలిపారు. చాలా కాలంగా మూసి వేసి ఉన్న ఈ చారిత్రక జైలును చూడడం పిల్లలకు మరపురాని అనుభవంగా నిలిచిందన్నారు. నగరంలోని ప్రముఖ వారసత్వ స్థలాలను ప్రజలకు పరిచయం చేయాలన్న ఉద్దేశంతో ఈ మార్గంలో వాక్ చేపట్టారన్నారు. వాక్‌లో పిల్లల కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన హెరిటేజ్ గిఫ్ట్‌లు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వాక్‌ల ఎఎంసి, టూరిజం, ఆర్కియాలజీ శాఖల అధికారులు, ఆర్యన్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

హెరిటేజ్ వాక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

కుష్టు అతి సాధారణ వ్యాధి

గ్రామాల్లో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-అనంతపురం

కుష్టు అతి సాధారణ వ్యాధి అని, 6 నెలలు లేదా ఏడాది పాటు మల్టీ డ్రగ్ థెరపీ మందులు వాడితే ఏ దశలోనైనా పూర్తిగా నయమవుతుందని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ జయలక్ష్మి తెలిపారు. కూడేరు పిహెచ్‌సి పరిధిలోని కడదరకుంట గ్రామంలో జరుగుతున్న కుష్టు వ్యాధి ఇంటింటి సర్వేను బుధవారం ఆమె పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరినీ అప్రమత్తంగా స్క్రీనింగ్ చేయాలన్నారు. ఏవైనా లక్షణాలు ఉంటే వెంటనే పిహెచ్‌సి డాక్టర్ వద్దకు పరీక్షకు పంపాలన్నారు. ఆమె వెంట పిఎంఓ నాగన్న, సిహెచ్‌ఓ సరోజమ్మ, సూపర్‌వైజర్ యశోద, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

వజ్రకరూరు పిహెచ్‌సి తనిఖీ

సమిష్టి కృషితో కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి సూచించారు. ఆయన డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నిమ్మల వేణుగోపాల్, రాజేష్‌తో కలిసి వజ్రకరూరు పిహెచ్‌సిని తనిఖీ చేశారు. కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై ఆరా తీశారు. ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, అపోహల గురించి అవగాహన కల్పించాలన్నారు. వారి వెంట మండల వైద్యాధికారి డాక్టర్ సర్దార్‌వలి, సిహెచ్‌ఒ లక్ష్మీదేవి, ఆరోగ్య బోధకులు సత్యనారాయణ, ఎంపిహెచ్‌ఈఓ గురుప్రసాద్, సూపర్‌వైజర్ నాగశంకర్, సుశీలమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ జైళ్లల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

సబ్‌జైళ్లల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిండాలని సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్ సూచించారు. ఆయన బుధవారం న్యాయవాదులు పరిపూర్ణవతి, ముత్యాలప్పలతో కలిసి సబ్‌జైళ్లను సందర్శించారు. బ్యారెకులు, టాయిలెట్లు, వంటగది, స్టోరూమ్, ఇతర రికార్డులను పరిశీలించారు. ఖైదీలతో ముఖాముఖి మాట్లాడారు. 21 ఏళ్ల లోపు నేరస్తులు ఉంటే కళ్యాణదుర్గం మండల లీగల్‌సెల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌కు వివరాలు తెలియజేయాలన్నారు. ఖైదీలు ఎన్ని రోజుల నుంచి సబ్‌జైలులో ఉన్నారు, లాయర్లను ఏర్పాటు చేసుకున్నారా, లేనిచో లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్‌ను అపాయింట్‌మెంట్ చేస్తామని తెలిపారు. ఆరోగ్య పరీక్షలు చేయడానికి డాక్టర్లు క్రమం తప్పకుండా వస్తున్నారా, ఆహారం నాణ్యతగా ఉంటుందా అని ఆరా తీశారు. వారి వెంట సబ్‌జైలర్ ధనుంజయనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఝాన్సీలక్ష్మీబాయి, ఇందిరా గాంధీలకు నివాళి

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ అధికారి హెచ్.రామాంజనేయులు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, రాణి ఝాన్సీలక్ష్మీబాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే ఎపి రాష్ట్ర పెన్షనర్ల తాలూకా సంఘం కార్యాలయంలో వారి జయంతి సభ నిర్వహించారు. శ్రీసాధన పాఠశాలలో కరస్పాండెంట్ పిల్లెల్లి కృష్ణయ్య, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఝాన్సీలక్ష్మీబాయి జయంతి కార్యక్రమం నిర్వహించారు.